క్లుప్తంగా

పొగాకు బ్యారన్ దగ్ధం

● రూ. 5 లక్షల ఆస్తి నష్టం



బ్యారన్‌లో మంటలు చెలరేగుతున్న దృశ్యం

టంగుటూరు: పొగాకు బ్యారన్ దగ్ధం అయిన సంఘటన మండలంలోని పొందూరులో శనివారం చోటు చేసుకుంది. బాధితులు, ఫైర్ సిబ్బంది తెలిపిన వివరాలు మేరకు.. మండలంలోని పొందూరు గ్రామానికి చెందిన్న తుమ్మా కొండయ్య బ్యారన్‌లో పొగాకు రెలిపి క్యూరింగ్ కర్రలు బ్యారన్‌లో పెట్టారు. ఈ క్రమంలో ఆల్లెక కర్ర మొద్దు గొట్టాంపై జారి పడటంతో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. ఈ సంఘటనలో బ్యారన్‌లో ఉన్న కర్ర ఆకు, టైర్లు అగ్నికి ఆహుతయ్యాయన్నారు. సమాచారం తెలుసుకున్న ఒంగోలు అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆపే ప్రయత్నం చేశారు. ఈ లోపు పూర్తిగా కాలిపోయింది. సుమారు రూ. 5 లక్షల మేరా ఆస్తి నష్టం వాటిల్లిందని అగ్నిమాపక సిబ్బంది, బాధితులు తెలిపారు.

నేడు మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

టంగుటూరు: మండలంలోని కందులూరులో సర్వ నేత్రాలయం ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ఉదయం 8 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం సెంటర్ నిర్వహిస్తామని సర్పంచ్ పసుమర్తి ఈశ్వరమ్మ శనివారం తెలిపారు. ఈ వైద్య శిబిరం డాక్టర్ మానస పెనుమచ్చ రెటీనా స్పెషలిస్టుతో కంటి వైద్య పరీక్షలు చేసి శుక్లాం ఉన్నవారికి కుట్లు లేకుండా ఫాకో సర్జరీ ద్వారా శుక్లాం ఆపరేషన్ అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక పరికరాలతో నిర్వహిస్తామని.. కావున ప్రజలు వినియోగించుకోవాలని డాక్టర్ ఉప్పలపాటి శ్రీనివాసరాజు తెలిపారు.

మాలకొండ ఆదాయం రూ.8,62,544

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ మాల్యాద్రి ఎల్‌క్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆదాయం శనివారం రూ.8,62,544 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబీ శ్రీనివాసరావు తెలిపారు. ఆదాయంలో భాగంగా కుంకుమార్చన రూ.20,680, తలనీలాలు రూ.27,400, ప్రత్యేక దర్శనం రూ.1,81,100, లడ్డుప్రసాదాలు రూ.1,74,865, అన్నదానం రూ.3,66,029, రూమ్‌అద్దెలు రూ.26,280 వచ్చినట్లు పేర్కొన్నారు.

మద్యం బాటిల్స్ స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు

సింగరాయకొండ (మర్రిపూడి): అక్రంగా బెల్టు షాపు నిర్వహిస్తున్న మహిళ వద్ద 8 తెలంగాణ మద్యం బాటిల్స్, 8 ఆంధ్ర బాటిల్స్ స్వాధీనం చేసుకుని ఆమెను అరెస్టు చేసిన సంఘటన శనివారం కొండపి మండలం మూగచింతల గ్రామంలో జరిగినట్లు సెబ్ సీఐ ఆర్. నరహరి తెలిపారు. మూగచింతల గ్రామానికి చెందిన కుంచాల తిరుమల వద్ద మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. సెబ్ ఎస్సై సీహెచ్ దయాకర్, ఎక్సైజ్ కానిస్టేబుల్ ఎస్. శ్రీనివాస్, వీవీ ఎస్ఎన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే

కొండపి (మర్రిపూడి): మండలంలోని స్థానిక హ్యాపీ కిడ్స్ స్కూల్‌లో శనివారం ప్రీప్రైమరీ గ్రాడ్యుయేషన్ సెలబ్రేషన్ వేడుకలను ప్రిన్సిపాల్ అపర్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె మాట్లడుతూ విద్యతో పాటు, క్రమశిక్షణ మా ఉద్దేశం అన్నారు. అలాగే 4 నవోదయ సీట్లతో మండలంలోనే ప్రథమ స్థానం సంపాదించామన్నారు. ఈ విద్యాసం వత్సరంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి.

భైరవకోనలో పూజలు



గుణలక్ష్మి కుటుంబసభ్యులకు వేద ఆశీర్వచనం చేస్తున్న అర్చకులు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, పర్యాటక కేంద్రం భైరవకోనను ఎండోమెంట్ స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్ విజయవాడ కె.గుణలక్ష్మి కుటుంబ సమేతంగా శనివారం సందర్శించారు. ఈసందర్భంగా భైరవేశ్వరస్వామిని, త్రిముఖదుర్గాదేవి అమ్మవారిని, నగరేశ్వరస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. అర్చకులు వారికి స్వాగతం పలికి అర్చనలు, అభిషేకం, కుంకుమార్చనలు చేయించారు. అనంతరం ఆలయ శేషవస్త్రాలతో సన్మానించి వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

బస్సుయాత్రను విజయవంతం చేయండి

● వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయయ



మాట్లాడుతున్న దద్దాల నారాయణ యాదవ్, వేదికపై చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సుయాత్రలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో చైర్మన్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం బస్సు యాత్ర ఆదివారం ఉదయం 9.30 గంటలకు కనిగిరి నియోజకవర్గంలో ప్రారంభమవుతుందన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని చింతపాలెం వద్ద సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి హారతులతో పార్టీ నేతలు స్వాగతం పలుకుతారని చెప్పారు. అక్కడి నుంచి బస్సుయాత్ర నేరుగా పామూరు బస్టాండ్, ఒంగోలు బస్టాండ్, చెక్ పోస్టు, టకారి పాలెం, నందన మార్గెళ్ల మీదుగా నియోజకవర్గంలో యడవల్లి వరకు సాగుతుందని తెలిపారు. అక్కడి నుంచి కేకేమిట్ల మండలం పెదారికట్లలోకి ప్రవేశిస్తుందన్నారు. పొదిలిలోని దొనకొండ అడ్డరోడ్డు వద్ద బహిరంగ సభ జరుగుతుందని పేర్కొన్నారు. కనిగిరి నియోజకవర్గంలో జరిగే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బస్సుయాత్ర రోడ్‌షోకు, పొదిలి వద్ద జరిగే బహిరంగసభకు నియోజకవర్గంలోని ఆరు మండలాల, మున్సిపాలిటీలోని పార్టీ శ్రేణులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమాలను వేలాది సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. కనిగిరిలో సాగే బస్సు యాత్ర, పొదిలిలో జరిగే బహిరంగ సభకు పార్టీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో పాల్గొనే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, పార్టీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సుయాత్ర, పొదిలిలో జరిగే బహిరంగ సభ విజయవంతానికి పార్టీ శ్రేణులు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి హాజరు కావాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులు, నాయకులు సమష్టి ప్రణాళికతో పనిచేసి ప్రతి గ్రామం నుంచి పార్టీ శ్రేణులు వచ్చేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ మేరకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గఫార్, ఏఎంసీ చైర్మన్ చింతంగుంట్ల సాల్మన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, ఎస్ మోహన్ రెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, ఎస్‌కే జిలానీ, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, కౌన్సిలర్లు చింతం శ్రీను, రామనబోయిన శ్రీను, దేవకి రాజీవ్, రాజారెడ్డి, దాసరి మురళీ, ఎస్‌కే ఖాశింసా, పులి శ్రీను, సయ్యద్ రిజ్వానా ఖాలక్, దేవ రాజ్, జి. లింకన్, దేవకి రంగా, పెన్నా ఏడుకొండలు, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, ఏఎంసీ డైరక్టర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



పామూరులో ఇంటింటి ప్రచారంలో దద్దాల మంజుభార్గవి, నేతలు

జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందాం

పామూరు: సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ సతీమణి దద్దాల మంజుభార్గవి అన్నారు. పామూరులోని ఓల్డ్ స్టేట్‌బ్యాంక్ రోడ్డులో శనివారం పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్.చాంద్‌బాషా, యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్ ఆధ్వర్యంలో ఇంటింటికి వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా దద్దాల మంజుభార్గవి మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో రూ.లక్ష నుంచి రూ.10 లక్షల పై చిలుకు లబ్ధి జరిగిందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుకు ఓటుసి ఎమ్మెల్యేగా దద్దాల నారాయణయాదవ్, ఎంపీగా డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, కోఆప్షన్ షేక్.నాయబ్‌రసూల్, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్‌బాషా, యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, జి.గోవిందయ్య, యాటా రాఘవేంద్ర, ఎం నారాయణరెడ్డి, షేక్.గయాజ్, సర్పంచ్ రాగమ్మ, పోకూరి బాలకృష్ణ, షేక్.షంషూర్, చెనికల శ్రీను, గాయకవాడ సుభాషిణి, పద్మ, జి.వెంకటేశ్వరరెడ్డి, ఎంఏటీ నాయబ్, వి.బాలబ్రహ్మాచారి, పిన్నిక రత్తయ్య, రంగారెడ్డి, మీరావళి, పుట్లూరి శివ, కొత్తూరి రవి, మంచికంటి మధు, శ్రీరాం శ్రీను, పాలేటి ప్రేమ్, ఓగూరి ఏడుకొండలు, పి.సూరి, గాజులపల్లి శ్రీనివాసరెడ్డి, ఎం అనంతరెడ్డి, చల్లా శివయ్య, సూరిపోగు మాల్యాద్రి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

బస్సుయాత్ర, బహిరంగ సభను జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న బొర్రారెడ్డి

పామూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి తెలిపారు. కొనకనమిట్ల జంక్షన్‌లో ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు జరగనున్న బహిరంగ సభకు అన్ని పంచాయతీల నుంచి హాజరై జయప్రదం చేయాలని కోరారు.

సీఎస్‌పురం(పామూరు): కనిగిరిలో ఆదివారం ఉదయం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేమంతా సిద్ధం బస్సుయాత్రను జయప్రదం చేయాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీలు దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి శనివారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు.

హనుమంతునిపాడు: కనిగిరిలో జరిగే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సుయాత్రకు ప్రజలు భారీగా తరలిరావాలని ఎంపీపీ గాయం సావిత్రి, పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఆదివారం ఉదయం కనిగిరిలో 10 గంటలకు జరిగే సిద్ధం సభ రోడ్డు షో కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అభిమానులు భారీగా తరలి వచ్చి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

పీసీపల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సుయాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి కోరారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో ఏర్పాటు చేసిన మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బస్సు యాత్ర, బహిరంగ సభలో మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఎంపీపీ ఆత్యాల జపన్య, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, వైమోహన్‌రెడ్డి, పోలు జయరామిరెడ్డి తదితరులు ఉన్నారు.

తల్లిదండ్రులు లేని పిల్లలం..ఆదుకోండి

● సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేత



వినతిపత్రం ఇచ్చిన చందన, సోని, రాజశేఖర్

కందుకూరు రూరల్: మేమంతా సిద్ధం బస్సుయాత్రలో భాగంగా శనివారం కందుకూరు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పోస్టాఫీస్ సెంటర్‌లో ప్రజలు ఘన స్వాగతం పలికారు. బస్సులో ప్రజలకు అభివాదం చేస్తూ వెళ్తున్న జగన్ మోహన్‌రెడ్డికి కందుకూరుకు చెందిన ఇద్దరు యువతులు వినతిపత్రం పట్టుకొని బస్సుకు ఎదురువెళ్లారు. దీంతో బస్సు వద్ద వచ్చి అర్జీ ఇవ్వాలని జగన్ చేయి ఊపడంతో వారు అర్జీని బస్సులోని వారికి అందజేశారు. పారబత్తిన మాధవరావు-పద్మశ్రీలకు ముగ్గురు పిల్లలు. ఇద్దరు అమ్మాయి, ఒక అబ్బాయి. ఏడాది క్రితం తల్లి, రెండు నెలల క్రితం తండ్రి అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ముగ్గురు పిల్లలు అనాథలయ్యారు. పెద్ద కుమార్తె చందన డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతుండగా, రెండో కుమార్తె సోని నర్సింగ్, కుమారుడు రాజశేఖర్ ఇంటర్మీడియెట్ చదువుతున్నాడు. కందుకూరులోనే అద్దె ఇంటో ఉంటూ తల్లిదండ్రులను కోల్పోవడంతో ఆర్థికంగా చదువులకు ఇబ్బందిగా మారింది. ఆర్థికంగా ఆదుకోవాలని జగనన్నకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

జగనన్నకు మద్దతుగా వలంటీర్లు రాజీనామా



రాజీనామ పత్రం అందిస్తున్న వలంటీర్ రాజశేఖర్



గుడ్లూరులో పంచాయతీ కార్యదర్శికి రాజీనామాలు అందజేస్తున్న వలంటీర్లు

టంగుటూరు: స్థానిక 4వ సచివాలయంలో ముద్రగడ్డ రాజశేఖర్ వలంటీరుగా శనివారం రాజీనామా చేసి సచివాలయ సిబ్బందికి రాజీనామా పత్రం అందించాడు. ఎన్నికల సంఘం వలంటీర్లను పక్కన పెట్టడంతో, రానున్న ఎన్నికలల్లో జగనన్న పేదలందరికీ అందిస్తున్న పథకాలను వివరించేందుకు రాజీనామా చేసినట్లు వివరించాడు. టంగుటూరు 2వ సచివాలయంలో రాజు అనే వలంటీరు కూడా ఇటీవల రాజీనామా చేశాడు.

ఐదుగురు వలంటీర్లు రాజీనామా

గుడ్లూరు: గుడ్లూరు సచివాలయం-2 పరిధిలో పనిచేస్తున్న ఐదుగురు వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా రాజీనామా చేసిన వలంటీర్లు జె.విష్ణు, ఎం.మురళి, ఎం.వెంకటేష్, కె.కిరణ్‌కుమార్, మణికంఠలు మాట్లాడుతూ చంద్రబాబు, కూటమి నాయకులు వలంటీర్లపై చేస్తున్న కక్ష సాధింపు చర్యలకు నిరసనగా రాజీనామాలు చేస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ తరుపున ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటామన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి అనూషారెడ్డికి తమ రాజీనామాలను అందజేశారు.

సంక్షేమం, అభివృద్ధికి ఓటేయండి



కొత్తపేటలో ప్రచారం నిర్వహిస్తున్న బుర్రా లక్ష్మి, లక్ష్మీనారాయణ

గుడ్లూరు: ఐదేళ్లుగా పేద, మధ్య తరగతి వర్గాల అభ్యున్నతికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కందుకూరు అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్ సతీమణి లక్ష్మి, కుమారుడు లక్ష్మీనారాయణ ఓటర్లను అభ్యర్థించారు. మండలంలోని కొత్తపేటలో నాయకులతో కలిసి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంట్లో సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఉన్నారన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తిరిగి అందాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూదన్‌యాదవ్, ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరారు. పార్టీ మండల కాపులూరి క్రిష్ణయాదవ్, గ్రామ నాయకులు ఎం.శ్రీనివాసులరెడ్డి, ఎం.వెంకటనర్సారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, యల్లయ్య, టి.రమేష్, మాజీ సర్పంచ్ మొగిలయ్య, పి.నర్సారెడ్డి, దేవయ్య, శ్రీనివాసులు, వెంకటస్వామి, కె.వెంకట్రావు, బిల్లా రమణయ్య, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

పొగాకు అత్యధిక ధర రూ. 236

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో శుక్రవారం జరిగిన వేలంలో పొగాకు అత్యధిక ధర రూ. 236 పలికింది. ఇది ఒంగోలు రీజియన్‌లో ఇది అత్యధికం. కమ్మవారిపాలెం, కట్టుబడిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 909 బేళ్ళను వేలానికితీసుకురాగా వాటిలో 670 కొనుగోళ్లు జరిగాయి. 239 బేళ్లు తిరస్కరణ జరిగాయి. గరిష్ట ధర రూ. 236 కాగా, కనిష్ట ధర రూ. 220 పలకగా, సరాసరి రూ. 228. 80 ధర పలికింది. 32 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

పొగాకు అత్యధిక ధర రూ. 235

కొండపి (మర్రిపూడి): స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో శనివారం జరిగిన వేలంలో పొగాకు అత్యధిక ధర రూ.235కు వ్యాపారులు కొనుగోలు చేశారు. చిన్న వెంకన్నపాలెం, వెన్నూరు గ్రామాలకు చెందిన రైతులు 805 బేళ్ళను తీసుకొని రాగా 629 కొనుగోలు జరిగాయి. వాటిలో 176 బేళ్ళు తిరస్కరణ జరిగాయి. గరిష్ట ధర రూ. 235 కాగా, కనిష్ట ధర రూ. 220 పలికిందని వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు.

సొంత గూటికి చేరిన కో ఆప్షన్ సభ్యుడు

గిద్దలూరు రూరల్: నగర పంచాయతీ కో ఆప్షన్ సభ్యుడు దమ్మాల జనార్దన్ ఇటీవల టీడీపీలోకి వెళ్లి అక్కడ వారి వ్యవహారశైలిపై అసంతృప్తి చెంది తిరిగి తన సొంత పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో గిద్దలూరు అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి సమక్షంలో శనివారం పార్టీ కండువా కప్పుకున్నారు. నగర పంచాయితీ పరిధిలో వైఎస్సార్ సీపీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. వైస్ చైర్మన్ ఆర్‌డీ రామకృష్ణ, మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, కాపు సంఘ నాయకులు కావేటి ఈశ్వర్‌నాయుడు, ఆర్యవైశ్య సంఘ నాయకులు బాదం గోపాల్, పర్చూరి నాగేశ్వరరావు, గర్రె వెంకటేశ్వర్లు, బాదం వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

నిబంధనలు కచ్చితంగా పాటించాలి

● సబ్‌కలెక్టర్ విద్యాధరి



మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ విద్యాధరి

కందుకూరు: ఎన్నికల నియమావళి నిబంధనలు కచ్చితంగా పాటించాలని సబ్‌కలెక్టర్ విద్యాధరి సూచించారు. స్థానిక కార్యాలయంలో శనివారం రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల నియమావళి అమలుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయ పార్టీలు, ప్రభుత్వ ఉద్యోగులు కచ్చితంగా ఎన్నికల నియమావళిని పాటించాలని, ఇప్పటికే నియామవళిపై అన్ని విధాలా అవగాహన కల్పించాలన్నారు. నియామవళి నిబంధనలను ఉల్లంఘించే వారిపై ఎన్నికల సంఘం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. ప్రధానంగా ఏ రాజకీయ పార్టీ ప్రచారం నిర్వహించాలన్నా కచ్చితంగా రిటర్నింగ్ అధికారి నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు. అలాగే ఇంటింటికి పంపిణీ చేసే ప్రచార కరపత్రాలపై తప్పనిసరిగా ప్రింటింగ్ ప్రెస్ అడ్రస్, ముద్రించిన వారి పేరు కచ్చితంగా ఉండాలన్నారు. ప్రజలను రెచ్చగొట్టేలా మతపరమైన, వ్యక్తిగత దూషణలతో ప్రసంగాలు చేయవద్దని సూచించారు. రాజకీయ పార్టీలు నిర్వహించే ప్రతి కార్యక్రమంగా ఎన్నికల నిఘా అధికారుల పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోను నియమావళిని ఉల్లంఘించి ప్రచారాలు, కార్యక్రమాలు చేయవద్దన్నారు. రాజకీయ పార్టీలు కోరిన వెంటనే సింగిల్ విండో పద్ధతిలో అన్ని అనుమతులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అలాగే నియోజవకర్గంలో 55 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని భద్రతాపరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వివరించారు.

ఉపాధిహామీ పనుల తనిఖీ



ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్న పీడీ వెంకట్రావు

గుడ్లూరు: మండల కేంద్రమైన గుడ్లూరు పెద్ద చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను డ్వామా పీడీ వెంకట్రావు శనివారం తనిఖీ చేశారు. పని ప్రదేశంలో కూలీల మస్టర్లను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు ఇచ్చిన కొలతల ప్రకారం 4 గంటల పాటు పనిచేస్తే వారికి రోజుకు రూ.300 కూలీ నగదు పడుతుందన్నారు. ఎండలు తీవ్రంగా కాస్తున్నందున కూలీలు ఉదయం 6 నుంచి 10 గంటల వరకు పనులు చేయాలన్నారు. పని ప్రదేశాల వద్ద కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టెంట్లను, మంచినీటిని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. గ్రామాల్లో ఉపాధి పనులు కావాలని అడిగిన ప్రతి కూలీకి పనులు కల్పించాల్సిన బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉందన్నారు. ఆయన వెంట ఏపీఓ అబ్దుల్లా, ఈసీ విజయ్‌కుమార్, ఫీల్డ్‌అసిస్టెంట్ రమేష్ ఉన్నారు.

ప్రభుత్వాసుపత్రికి వస్తువుల వితరణ



ఫ్రిజ్‌ను, స్ట్రచర్‌ను అంద చేస్తున్న డాక్టర్ పెరుగు మురళీకృష్ణా, హరితా దంపతులు

కనిగిరి రూరల్: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలోని డయాలసిస్ కేంద్రానికి వైఎస్సార్ సీపీ రాష్ట్ర వైద్య విభాగం కార్యదర్శి, సాయికృష్ణా మల్టీ స్పెషాలిటీ వైద్యశాల అధినేతలు డాక్టర్ పెరుగు మురళీకృష్ణా, డాక్టర్ హరిత దంపతులు రూ.20 వేల విలువైన ఫ్రిజ్, స్ట్రచర్లను అందజేశారు. అనంతరం డాక్టర్ యన్నాబత్తుని నరసింహారావు 8వ వర్ధంతి సందర్భంగా ఆస్పత్రిలోని రోగులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా దంపతులు సేవాహిత కార్యక్రమాలు చేపట్టడాన్ని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, కౌన్సిలర్లు పి.అరుణోధర్, సయ్యద్ రిజ్వానా ఖాలక్, మైనార్టీ సెల్ కార్యదర్శి ఎస్‌కే మీరావలి, ఏఎంసీ డైరక్టర్ బొట్టు శ్రీనునాయుడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం డయాలసిస్ కేంద్రం వైద్య సిబ్బంది డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా దంపతులను ఘనంగా సన్మానించారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

కందుకూరు: బీజేపీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక కార్యాలయంలో శనివారం ఆ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త ఘట్టమనేని హరిబాబు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. కేంద్రంలో మరోసారి ఎన్‌డీఏ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ధీమా వ్యక్తం చేవారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నాదుల రాఘవయ్య, కో కన్వీనర్ జొన్నాదుల సురేష్, పట్టణశాఖ అధ్యక్షుడు మన్నేపల్లి వరప్రసాదరావు, జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షుడు జగన్నాథం వైకుంతం, ఉపాధ్యక్షుడు అమలనాధుని మాల్యాద్రినాయుడు, బుర్రా కోటేశ్వరరావు, ప్రధానకార్యదర్శి చుండి మురళీధర్, కార్యదర్శి గొడ్డటి బాలరాఘవులు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి గుడిలో హుండీ చోరీ

కురిచేడు: స్థానిక దర్శి రోడ్డులో నూతనంగా నిర్మించిన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో హుండీని శుక్రవారం రాత్రి చోరీ చేశారు. శనివారం ఆలయ నిర్వహకులు పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆలయానికి వచ్చే సరికి తలుపు తీసి ఉంది. ఆలయంలో హుండీ లేకపోవడంతో పరిసరాలు పరిశీలించారు. దక్షిణం వైపు ఇనుప గేటుకు లోపల వైపు వేసిన తాళం తీసి ఉంది. ఆలయంలో ఉత్తరం వైపు ఉన్న నిచ్చెన దక్షిణం వైపు ప్రహరీ ఉంది. హుండీని రెండు చేల అవతలకు తీసుకెళ్లి పగలగొట్టి అందులోని డబ్బులు తీసుకెళ్లారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.